# కాజీ నస్రుల్ ఇస్లామ్

డా॥ సోమసుందర్



విప్లవ కవి

# కాజీ నజ్రుల్ ఇస్లామ్

## కవిత్వమూ - జీవితమూ

**మహాకవి గురజాడ 150వ జన్మదిన నివాళి**

డా॥ ఆవంత్స సోమసుందర్

కళాకేళి ప్రచురణలు
పిఠాపురం

# KAAZI NAZRUL ISLAM

by Dr. Avantsa Somasunder

ప్రథమ ముద్రణ : మే, 2001
ఈ ముద్రణ : ఆగస్ట్ 2012
ప్రతులు : 1000

© డా॥ ఆవంత్స సోమసుందర్

**హెచ్చరిక**

ఈ పుస్తకం మార్కెట్‌లో వున్నంత వరకు ఏ అంశాన్నైనా, ఏ రూపంలో నైనా, ఎవరైనా ముందుగా ప్రచురణకర్తల / కాపీరైట్ హోల్డరు నుండి, లిఖితపూర్వక అనుమతి పొందకుండా వాడుకోవడం కాపీరైట్ చట్టప్రకారం నేరం.

వెల: రూ. 30–00

ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4–1–435, విజ్ఞానభవన్,
బ్యాంకు స్ట్రీట్,
హైదరాబాదు–500 001.

ముద్రణ: అభిసారిక ప్రెస్,
సామర్లకోట

**పాకెట్ బుక్స్**

మహాకవి సుబ్రహ్మణ్య భారతి
బెంగాలీ మహాకవి నజ్రుల్ ఇస్లామ్
జర్మన్ మహాకవి హెన్రిక్ హెయినే
కాళిదాసు రామకథ
నాటికీ, నేటికీ శకుంతల ఆడదే!
బ్రెఫ్ట్ "అమ్మ"

**6 పుస్తకాల మొత్తం ఖరీదు**
**రూ.100 మాత్రమే**

మహత్తర విప్లవకవి నజ్రుల్ ఇస్లామ్‌ను
జీవిత కాలమంతా
నుతిస్తూ, వారి కవితలను వినిపిస్తూ
వారి మిత్రులకు వినిపిస్తూ,
ఆయన రాసిన కవితల్లాంటివే రాయాలని
తలపోస్తూ జీవించిన మహనీయుడు
**శ్రీ పురిపండా అప్పలస్వామి గారికి**
హృదయాంకితముద్రతో

– సోమసుందర్

# బెంగాలీ విప్లవ కవికి జోహార్లు

కాజీ నజ్రుల్ ఇస్లామ్ ప్రఖ్యాత వంగదేశ విప్లవకవి.. ఆయన, ప్రథమ ప్రపంచ యుద్ధంలో సిపాయిగా పనిచేస్తున్న కాలంలోనే - మహానేత లెనిన్ నాయకత్వాన జయప్రదమైన సోషలిస్ట్ విప్లవం గురించి తెలుసుకున్నాడు. చైతన్యవంతుడయ్యాడు. తదాదిగా విప్లవ కవిత్వం రచించ నారంభించాడు. విశ్వకవి రవీంద్రుని ప్రశంశలూ, ప్రోత్సాహమూ అందుకున్నాడు.

ఆ మహాకవి విప్లవ కవితలను, వంగభాషలో నిష్ణాతుడైన పురిపండా అప్పలస్వామి, శ్రీశ్రీ, నారాయణబాబు, రోణంకి ప్రభృతులకు వినిపించి విప్లవకవిత్వపు ఉప్పు అందించాడు. ఇది రహస్యమేమీ కాదు. నారాయణబాబు నజ్రుల్ ప్రభావాన్ని బహిరంగంగానే ప్రకటించుకున్నాడు. ఆ విధంగా తెలుగు ఆధునిక కవిత్వానికి నజ్రుల్ బంధువయ్యాడు.

ఈ సంవత్సరంతో ఈ మహాకవి శతజయంతి ఉత్సవాలు ముగియ నున్నాయి. ఈ సందర్భంగా ఆ మహాకవిపై ఒక పరిచయ గ్రంథం రచించాలని గత నాలుగేళ్ళుగా ఆశిస్తున్నాను. ఆయన గురించిన సమాచారాన్ని వీలైనంత అధికంగా అందించవలసిందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రిగారినీ, డైరెక్టర్నీ లేఖలద్వారా అభ్యర్థించాను. వారెంతో ఆదరంతో నేను కోరిన దానికన్నా మిన్నగా ఎన్నో టైపు చేసిన డాక్యుమెంట్లు పంపారు. వారి సమాచార పత్రిక సంచికలు కూడా పంపారు. ఈ సమాచారాన్ని సాకల్యంగా వినియోగించుకొని ఈ వ్యాసాలు రూపొందించాను. కొన్ని ముఖ్య విషయాలు పునరుక్తమై ఉండవచ్చు. వాటివల్ల గ్రంథపఠనాసక్తికి అభ్యంతరం కలగదు. ఈ

సహకారానికి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, ముఖ్యంగా సమాచార శాఖకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

1947 లో ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవం నాడు గొంతెత్తి గానం చేస్తుండగా నజ్రుల్ కంఠం శాశ్వతంగా మూగబోయింది. అయినా ఆయన జీవితాంతం మొక్కవోని ధైర్యంతో కవిత్వ రచన చేస్తూనే ఉన్నాడు.

గత నాలుగు సంవత్సరాలలో నా దస్తూరి ఇతరులెవరికీ అర్థంకాని స్థితికి చేరింది. చిరంజీవి యర్రమిల్లి ఉషాకుమారి నా వ్రాతప్రతులు తయారు చేయడంలో సహకరిస్తున్నది. ఆమెకు నా ఆశీస్సులు.

పిఠాపురం, అభినందనలతో

3.9.2000. **డా॥ ఆవంత్స సోమసుందర్**

# ఇందులో


విప్లవకారుడూ - మహాకవీ కాజీనజ్రుల్ ఇస్లామ్ ... 7

వాగ్గేయకారుడుగా నజ్రుల్ ... 25

దోపిడీ వ్యవస్థకు ప్రతిఘటనే నజ్రుల్ సాహితీ జీవితం ... 38

విశ్వమహాశక్తి ప్రసవించిన విప్లవ శిశువు ... 45

నజ్రుల్ కవితా సమాలోచన ... 59

విప్లవకవి- అన్వర్థనామమే ... 76

వంగ సాహితీ రంగంలో నవ కవితా ప్రభంజనం ... 86

తెలుగులో కొన్ని నజ్రుల్ కవితలు ... 95

# విప్లవకారుడూ - మహాకవీ కాజీ నజ్రుల్ ఇస్లామ్

ప్రథమ విప్లవకవిగా కాజీ నజ్రుల్ ఇస్లాం వంగ ప్రజానీకం పూజలు నిరంతరాయంగా అందుకుంటూనే ఉన్నాడు. యౌవనావేశపూరిత కవితా హృదయంతో వంగదేశంలో యింటింటా ఆయన జీవిస్తూనే ఉన్నాడు. నజ్రుల్ కవితా ఝంఝుం దశదిశలా ప్రసరించి జాతిని ఉద్రేకోత్తుంగ మొనర్చింది.

ఆయన ఆలపించిన అగ్నివీణ సంగీతం - జాతి హృదయంలో ఉష్ణరశ్మి నెగసన త్రోసింది. అక్షరాక్షరంలోనూ మాతృదేశం పట్ల నజ్రుల్ ప్రకటించిన ప్రేమారాధన బెంగాలీ ఆబాలగోపాలాన్నీ ఉర్రూతలూపింది. జన హృదయంలో ప్రవేశించిన ఆయన కవిత స్వేచ్ఛాభారతి స్వరూప స్వభావా లను స్వప్న సాక్షాత్కారం కావించింది. నజ్రుల్ విప్లవ గీతాలతో బెంగాలీ యువజనత నవోత్తేజమందుకొంది; జీవనో త్సాహంతో క్రాంతి సైన్యంగా మారింది. 1920 లలోనే యువకులు విద్యార్థులూ వందలాదిగా ఉద్రేకోత్సహాలు ప్రదర్శించి-మాతృదేశ బంధవిముక్తి కోసం సునాయాసంగా అశువులర్పించగల వీరకిశోరాలుగా పరిణతమయ్యారు.

నజ్రుల్ కవితా సంపుటి అగ్నివీణ –బానిస సంకెళ్ళు త్రెంచమని ఉద్భోధిస్తే, రెండో కవితా సంపుటి విద్రోహీ (విప్లవకారుడు) సామ్రాజ్యవాద నిరంకుశత్వాన్ని పటాపంచ లొనర్చడంతో పాటు మనిషిని మనిషే దోపిడీ చేయని నవసమాజాన్ని ఆవిష్కరించాలని ప్రబోధించింది.

నజ్రుల్ కవితా కంఠం వంగ సంగీత సాహిత్యలోకం లోనికి విప్లవ ప్రభంజనంగా ప్రవేశించింది. ఆ నవీన కంఠ మాధుర్యానికి వివశుడైన సహృదయ చక్రవర్తి విశ్వకవి రవీంద్రుడు హృదయపూర్వక స్వాగత మందించాడు. నజ్రుల్ విప్లవగీతాలందుకొని దేశభక్తులైన యువకులు వందలాదిగా దరహాసకాంతులతో జెయిళ్ళ నలంకరించారు. ద్వీపాంతర వాసశిక్షలకు గురిచేయబడినప్పటికీ నజ్రుల్ గీతాలాలపిస్తూనే సాహసోపేతంగా కదలిపోయారు. చివరికి ఉరికంబాల కెక్కవలసిన సమయం ఎదురైనపుడు సైతం నజ్రుల్ గీతాలు గానం చేస్తూనే ఆనందంగా మృత్యువు నాహ్వానించారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగే స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక కర్షక వర్గాలు ఉత్సాహంగా పాల్గొనవలసి ఉందని నజ్రుల్ సంకల్పించాడు. ఆ సంకల్పంతో ఆయన రచించిన కవితలు శ్రామిక వర్గాన్ని కదిలించి ఉత్తేజమొనర్చాయి. ముఖ్యంగా మూడో కవితా సంపుటి 'సామ్రాజ్యవాది' నజ్రుల్‌ను కమ్యూనిస్టు కవిగా పీడితుల పక్షాన తిరుగులేకుండా నిలిపింది. ఈ చైతన్యం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2347**

* * *

**Read other books of Dr. Avantsa Somasundar @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Avantsa+Somasundar&id=879**